పట్టభద్రుల ఎమ్మెల్సీకి నాలుగు నామినేషన్లు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి మంగళవారం నలుగురు స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. దాఖలైన నామినేషన్ల వివరాలు ఇలా ఉన్నాయి. ప్రకాశం జిల్లాకు చెందిన కిరణ్ దాసరన్నమట్టె గుంట (ఇండిపెండెంట్) ప్రకాశం జిల్లాకు చెందిన మాదసి జాలారావు (ఇండిపెండెంట్), తిరుపతి జిల్లా నాయుడుపేటకు చెందిన సన్నారెడ్డి దయాకర్‌రెడ్డి (భారతీయ జనతా పార్టీ), ఎస్.జగదీశ్వరనాయుడు నామినేషన్ దాఖలు చేశారు. అలాగే ప్రకాశం జిల్లాకు చెందిన భాస్కరరావు కమ్మిశెట్టి (ఇండిపెండెంట్), తిరుపతి జిల్లా వాకాడు మండలంకు చెందిన బొట్టికాయల చంద్రశేఖర్ (ఇండిపెండెంట్) నామినేషన్ వేశారు. ఉపాధ్యాయ నియోజకవర్గం నుండి మంగళవారం ఒక్క నామినేషన్ కూడా దాఖలు కాలేదు.

పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపిద్దాం

పిడిఎఫ్ ఎమ్మెల్సీ విరపు బాలసుబ్రమణ్యం

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్స్ యువజన కార్మికవర్గ ప్రజానీక గొంతుకగా నిలబడతామని 2023 మార్చి 13న జరిగే శాసనమండలి ఎన్నికలలో టీచర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పొక్కిరెడ్డి బాబురెడ్డి, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి మీగడ వెంకటేశ్వరరెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటువేసి గెలిపించాలని పిడిఎఫ్ ఎంఎల్‌సి విరపు బాలసుబ్రమణ్యం పిలుపునిచ్చారు. స్థానిక యూటిఎఫ్ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత మూడు పర్యాయాలు జరిగిన ఎంఎల్‌సి ఎన్నికల్లో సాధారణ ఉపాధ్యాయులైన తమ లాంటి వాళ్ళు పోటీ చేసి విజయం సాధించడం జరిగిందని అయితే ప్రస్తుత ఎన్నికల్లో రాజకీయ పార్టీలు ప్రత్యక్ష జోక్యంతో దొంగ ఓట్లు, ప్రలోభాలను సమర్థవంతంగా తిప్పికొడతామని హెచ్చరించారు. ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలతో పాటు కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలపై శాసన మండలిలో పిడిఎఫ్ ఎంఎల్‌సిలు శక్తిమేరకు చేసిన కృషి చేశారని అన్నారు. అధికార పార్టీ ఏజెంట్‌గా వ్యవహరిస్తూ ఉపాధ్యాయులను బెదిరింపులకు గురిచేస్తున్న ఆర్‌జెడి ప్రతాప్‌రెడ్డి వ్యవహారశైలిపై ఎన్నికల కమీషన్‌ను ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయ ఎంఎల్‌సి అభ్యర్థి బాబురెడ్డి మాట్లాడుతూ పాదయాత్ర సందర్భంగా ఉద్యోగ, ఉపాధ్యాయ నిరుద్యోగులకు రకరకాల వాగ్దానాలు ప్రకటించిన నాటి ప్రతిపక్ష నేత, నేటి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి వీటిలో ఏ ఒకటి కూడా నెరవేర్చలేదని విమర్శించారు. సిపిఎస్ రద్దు చేస్తానని, పాత పెన్షన్ పునరుద్ధరిస్తానని, ఇచ్చిన మాట ఇంతవరకు అమలుకు నోచుకోలేదని విమర్శించారు. విద్యారంగ సంస్కరణల పేరుతో పాఠశాలలను కుదించడం, ఉపాధ్యాయులను తగ్గించడం చేస్తున్నారని విమర్శించారు. ఉపాధ్యాయుల సంఖ్యను తగ్గించడం ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్య ఎలా వస్తుందో చెప్పాలని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఉపాధ్యాయులపై బోధనేతల కార్యక్రమాల భారాన్ని మోపుతూ మానసిక ఆందోళనకు గురిచేస్తున్నారని విమర్శించారు. పాఠశాలల పర్యవేక్షణ పేరుతో ఉపాధ్యాయులను భయభ్రాంతులకు గురిచేయడాన్ని వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. ప్రశాంత వాతావరణంలో ఉపాధ్యాయులు విద్యాబోధన చేసే పరిస్థితిని కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదని తెలిపారు. మోడల్ స్కూల్స్, కేజీబీవీ, డిగ్రీ, జూనియర్ కళాశాలల అధ్యాపకుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి మీగడ వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ ప్రతి జనవరి నెలలో జాబుల కోసం ప్రకటన చేస్తామని చెప్పిన మాట గాలిలో కలిసిపోయిందని, జాబ్‌లెస్ రాష్ట్రంగా మారిపోయిందని విమర్శించారు. ఉద్యోగాలు కల్పిస్తారని ఆశగా ఎదురు చూస్తున్న నిరుద్యోగులను నిరాశకు గురి చేశారన్నారు.

కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేస్తానని చెప్పిన హామీ ఏమైందని విమర్శించారు. కేజీబీవీ టీచర్లకు రెగ్యులర్ పోస్టులు కేటాయించి మినిమం టైంస్కేల్ ఇవ్వాల్సి ఉండగా అలా చేయకుండా అరాకొర జీతాలు పెంచి ఆనందపడండి అనడం శోచనీయమన్నారు. డిగ్రీ కాలేజీలలో పనిచేస్తున్న అధ్యాపకులు వెయ్యి మంది కొన్ని దశాబ్దాలుగా పనిచేస్తున్న నేటికీ వారికి నెలకు కేవలం రూ.14400లు చెల్లించడం వారి శ్రమను దోచుకోవడమే అన్నారు. కేజీబీవీ టీచర్లతో పాటు నియమించబడిన సిఆర్‌పి, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, ఎంఐఎస్ కోఆర్డినేటర్ల వంటి ఎస్ఎస్ఏ ఆధ్వర్యంలో పనిచేసే ఒప్పంద ఉద్యోగుల జీతాలు పెంచకపోవడం గర్హనీయమన్నారు. సచివాలయాలలో పనిచేసే ఉద్యోగులను రెండు సంవత్సరాల సర్వీసు పూర్తయిన వెంటనే రెగ్యులర్ చేస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వము కొంతమందిని పరీక్షలు పాస్ అయ్యి మూడు సంవత్సరాల కాలము కావస్తున్న రెగ్యులర్ చేయక పోవడం అన్యాయం అన్నారు. మునిసిపల్ రంగంలో అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు కొన్ని మున్సిపాలిటీలలో కనీస వేతనాలు అమలు చేయడం లేదని అన్నారు. ఇలా ఉద్యోగులు, ఉపాధ్యాయులు, నిరుద్యోగులు కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగులు, అసంఘటిత రంగ కార్మికులు ఎదుర్కొంటున్న ఈ సమస్యల పరిష్కారం కొరకు పిడిఎఫ్ తరఫున పోటీ చేస్తున్న బాబురెడ్డి, వెంకటేశ్వరరెడ్డిలకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న పిడిఎఫ్ ఎమ్మెల్సీ విరపు బాలసుబ్రమణ్యం

ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు

ఎంఎల్‌సి ఎన్నికల రిటర్నింగ్ అధికారి యం.హరి నారాయణన్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ప్రకాశం నెల్లూరు చిత్తూరు పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఎన్నికలను పగడ్బందీగా ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ మరియు ఎంఎల్‌సి ఎన్నికల రిటర్నింగ్ అధికారి యం.హరి నారాయణన్ పేర్కొన్నారు. మంగళవారం చిత్తూరు సచివాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎన్నికల నిర్వహణపై తిరుపతి, అన్నమయ్య, నెల్లూరు, ప్రకాశం, బాపట్ల జిల్లాల కలెక్టర్లు, జేసిలు, డిఆర్‌ఓలు, ఆర్‌డిఓలతో రిటర్నింగ్ అధికారి సమీక్షించారు. జిల్లా సచివాలయంలో జిల్లా కలెక్టర్ మరియు రిటర్నింగ్ అధికారితో పాటు జిల్లా జాయింట్ కలెక్టర్ మరియు స్థానిక సంస్థల ఎంఎల్‌సి ఎన్నికల రిటర్నింగ్ అధికారి డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్, డిఆర్‌ఓ మరియు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి ఎన్.రాజశేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి మాట్లాడుతూ ప్రకాశం నెల్లూరు చిత్తూరు పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. పోలింగ్ స్టేషన్‌లలో పోలింగ్ విధులు కేటాయించబడిన సిబ్బందికి ఎన్నికల నిర్వహణకు సంబంధించి శిక్షణా తరగతులను నిర్వహించాలని అన్నారు. హెల్ప్‌డెస్క్‌ను ఏర్పాటు చేసి అందిన ప్రతి కంప్లైంట్‌ను రిజిస్టర్‌లో నమోదు చేయాలన్నారు. పోలింగ్ రోజున ఓటింగ్ విధానంపై ఓటర్లకు అవగాహన కల్పించాలన్నారు. కౌంటింగ్ నిర్వహణకు సంబంధించి సిబ్బంది గుర్తింపు ప్రక్రియను పూర్తిచేయాలని అన్నారు. బ్యాలెట్ బాక్సులను సిద్ధం చేసుకోవాలని ఆర్డీఓలు ఈవిషయంలో ప్రత్యేకశ్రద్ధ చూపాలన్నారు. జిల్లా రెవెన్యూ అధికారులను అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులుగా గెజిట్ నోటిఫై చేసినందున పూర్తి బాధ్యతతో సంబంధిత ఆర్‌డిఓలను సమన్వయం చేసుకోవాలన్నారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్

ఇళ్ల నిర్మాణాలు మరింత వేగవంతం

గృహ నిర్మాణాలను పరిశీలిస్తున్న కమిషనర్ అరుణ

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: జగనన్న కాలనీలో జరుగుతున్న ఇళ్ల నిర్మాణాలను మరింత వేగవంతం చేయాలని నగర కమిషనర్ డాక్టర్ జె.అరుణ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం కమిషనర్ బండపల్లి 1,2 లేవట్లను సందర్శించారు. లేవట్లలో జరుగుతున్న ఇళ్ల నిర్మాణాలను పరిశీలించి, లబ్ధిదారులు, మేస్త్రీలతో మాట్లాడారు. పనులు నిరంతరాయంగా, మరింత వేగంగా జరిగేలా చూడాలన్నారు. అనంతరం ఇళ్లనిర్మాణాల్లో పురోగతిపై హౌసింగ్ అధికారులు, అమినిటీ కార్యదర్శులతో సమీక్ష నిర్వహించారు. ఉగాది నాటికి నిర్దేశించుకున్న లక్ష్యాల మేరకు నిర్మాణాలను పూర్తి చేయించాలన్నారు. కార్యక్రమంలో సూపర్వైజర్ అధికారులు గోపి, మురళీకష్ణ, హౌసింగ్ ఏఈ శ్రీధర్, అమినిటీ కార్యదర్శులు పాల్గొన్నారు.

భూముల గుర్తింపు ప్రక్రియ వేగవంతం చేయండి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: అసైన్‌మెంట్ భూముల గుర్తింపు ప్రక్రియ వేగవంతం చేయాలని కలెక్టర్ ఎం.హరినారాయణన్ తెలిపారు. మంగళవారం సాయంత్రం కలెక్టర్, జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్, డిఆర్‌ఓ ఎన్.రాజశేఖర్‌తో కలసి ఆర్డీఓలు సర్వే డీటీలు సర్వేయర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్మశాన వాటికలకు సంబంధించిన భూములను ఇంకా కొన్ని పెండింగ్‌లో ఉన్నాయని మండల అధికారులు వెంటనే సర్వేచేసి అప్పగించాలని అన్నారు. అసైన్మెంట్ భూముల గుర్తింపు ప్రకియను పూర్తిచేయాలన్నారు. 22ఏకు సంబంధించి ఇంకా పెండింగ్‌లో ఉన్న వాటిని పూర్తిచేయాలని అన్నారు. భూ మొదటి విడత రీసర్వేలో ఉన్న పనులను సకాలంలో పూర్తిచేయాలని, అదేవిధంగా రెండవ విడత రీసర్వే పనులు పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. ఇందులో ప్రధానంగా ఇచ్చిన తేదీల ప్రకారం నిర్వహించాలని, పనులలో నాణ్యత ఉండాలని అన్నారు. అదేవిధంగా సర్వేరాళ్లు నాటే ప్రక్రియను వేగవంతం చేసి పూర్తి చేయాలన్నారు.

బాలకార్మిక వ్యవస్థను రూపుమాపుదాం

సీనియర్ సివిల్ జడ్జి కరుణ కుమార్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: బాలకార్మిక వెట్టిచాకిరి వ్యవస్థను రూపుమాపేందుకు ప్రతిఒక్కరు కషి చేయాలని జిల్లా న్యాయసేవా అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్‌జడ్జి డాక్టర్ ఐ.కరుణ కుమార్ పేర్కొన్నారు. కార్మికశాఖ సహాయ కమిషనర్ ఓంకార్, ఆర్డీఓ రేణుకలతో కలసి మంగళవారం ఉదయం స్థానిక జిల్లా కోర్టు, న్యాయ సేవాఅధికార సంస్థ సమావేశం హాల్‌లో బాలకార్మికుల వెట్టిచాకిరి నుంచి విముక్తిపై పోలీసు, రెవెన్యూ, కార్మిక, వైద్య ఆరోగ్య, సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమశాఖలతో పాటు, స్వచ్ఛంద సంస్థలతో నిర్వహించిన వర్క్‌షాప్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఈనెల 9 నుండి 15వ తేదీ వరకు ఆపరేషన్ స్వీజ అనే పేరుతో వారోత్సవాలను కార్మిక శాఖ నిర్వహించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో బాలకార్మికులు వివిధ చోట్ల పనిచేస్తున్నవారిని కార్మికశాఖ అధికారులు గుర్తించి విముక్తి చేయడం జరిగిందన్నారు. సంబంధిత శాఖలు సమన్వయంతో వెట్టిచాకిరి వ్యవస్థను పూర్తిగా నిర్మిలించటానికి తగినచర్యలు తీసుకోవాలని సంబంధితశాఖల అధికారులకు సూచించారు. వెట్టిచాకిరి చట్టం గత 45సంవత్సరాల క్రితమే ఆములలోకి వచ్చిందన్నారు. కార్మికచట్టం ప్రకారం 14సంవత్సరాల లోపు పిల్లల చేత పని చేయించిన, పనిలో పెట్టుకు అలాంటి సంస్థలపై చర్యలు తీసుకోవడంలో పాటు, జైలుశిక్ష, జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కార్మికశాఖ సహాయ కమిషనర్ మాట్లాడుతూ జిల్లాలో అన్ని శాఖలతో సమన్వయం చేసుకొని జిల్లాలో బాలకార్మిక వ్యవస్థను పూర్తిగా రూపుమాపడం జరుగుతుందని తెలిపారు. కార్మికులకు కనీసం వేతనం చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటామని, ప్రభుత్వ నిర్ణయించిన కనీస వేతనం కంటే తక్కువ వేతనం చెల్లించే వారిపై కఠినచర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అదేవిధంగా బాల్య వివాహాలు జరగకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో చెన్నై నుండి వచ్చిన న్యాయవాదులు, రాజ్ కుమార్, శ్యామ్, సహాయక సాంఘిక సంక్షేమ అధికారి, నాగేశ్వరరావు, వైద్య ఆరోగ్యశాఖ డాక్టర్ సుదర్శనం, గిరిజన సంక్షేమశాఖ నుండి సీనియర్ సహాయకులు, మురళి, పోలీస్, రెవెన్యూ, సిబ్బంది, రోప్ స్వచ్ఛంద సంస్థల అధ్యక్షులు ధనశేఖర్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి కరుణకుమార్

నోడల్ అధికారుల విధులను బాధ్యతగా నిర్వహించాలి

మార్చి ఒకటి నుంచి శిక్షణ

పోలింగ్, కౌంటింగ్‌కు పకడ్బందీ ఏర్పాట్లు : జెసి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి నోడల్ అధికారులకు కేటాయించిన విధులను బాధ్యతగా నిర్వహించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ మరియు స్థానిక సంస్థల రిటర్నింగ్ అధికారి డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఏర్పాట్లపై నోడల్ అధికారులతో రిటర్నింగ్ అధికారి సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఏర్పాటైన పోలింగ్ కేంద్రాలను సంబంధిత అధికారులు తనిఖీ చేసి ఏర్పాట్లను పరిశీలించాలన్నారు. పోలింగ్ కేంద్రాలలో నిబంధనల మేరకు ఉండాల్సిన అన్ని ఏర్పాట్లు తాగునీరు, లైటింగ్, ర్యాంపు, దివ్యాంగుల కోసం ప్రత్యేకఏర్పాట్లు చేయాలని, పంచాయతీరాజ్ శాఖ అధికారులు ఈ ఏర్పాట్లను చేయాలన్నారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్ వద్ద ఏర్పాట్లను ఆర్డిఓలు పర్యవేక్షించాలన్నారు. నోడల్ అధికారులు వారికి కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలో ఎటువంటి తప్పులకు తావు లేకుండా పకడ్బందీగా ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు అన్నిశాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. సమావేశంలో నోడల్ అధికారులు హౌసింగ్ పీడీ పద్మనాభం, ఎస్ఈ పంచాయతీరాజ్ చంద్రశేఖర్‌రెడ్డి, జడ్పీసిఈఓ ప్రభాకర్‌రెడ్డి, సమగ్రశిక్ష ఎపిసి వెంకట రమణారెడ్డి, డిటిసి బసిరెడ్డి, ఎన్‌వైకే అధికారి ప్రదీప్ కుమార్, జిల్లా ఆడిట్ అధికారి రంగయ్య, ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి చంద్రశేఖర్ నాయుడు, జిల్లా కో- ఆపరేటివ్ అధికారి బ్రహ్మానందరెడ్డి, కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ పద్మజ, జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణపై నోడల్ అధికార్లతో సమీక్షిస్తున్న జెసి వెంకటేశ్వర్

మరో ప్రపంచం పిలుస్తోంది..

రెడ్ బుక్ డే

కమ్యూనిస్టు సిద్ధాత పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న సిపిఎం నేతలు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: మరో ప్రపంచం పిలిచింది పదండి.. ముందుకు పదండి.. త్రోసుకు పోదాం పోదాం పైపైకి అంటూ రెడ్ బుక్ డే సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు పిలుపునిచ్చారు. ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 21న జరిగే రెడ్ బుక్‌డే కార్యక్రమం మంగళవారం చిత్తూరులో సిపిఎం కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు మాట్లాడుతూ రెడ్ బుక్‌డే సందర్భంగా రాష్ట్రంలో మహాకవి శ్రీశ్రీ రచించిన మహాప్రస్థానం కవితలను పఠనం చేయడం జరిగింది. శ్రీశ్రీ మహాప్రస్థానంలో మరో ప్రపంచం.. మరో ప్రపంచం పిలిచింది పదండి- ముందుకు పదండి తోసుకు పోదాం పోదాం పైపైకి పదము తొక్కుతూ పదం పాడుతూ రుధంతరాలను గర్జిస్తూ పదండి పోదాం వినపడలేదా మరో ప్రపంచపు జలపాతం అంటూ ప్రజలను చైతన్య చేస్తూ ఈ దోపిడీ సమాజాన్ని నుంచి బయటపడడానికి కవితలు ద్వారా మేలుకొలిపాడు. రెడ్ బుక్ డే సందర్భంగా పుస్తకాల ప్రాధాన్యతను వాటిలోని అంశాలను ప్రతిఒక్కరూ పఠనం చేసి ఆచరణలో ముందుకు వెళ్లాలని సూచించారు. ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాల్లో పాలకుల అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై స్వచ్ఛందంగా ప్రజలు ముందుకు రావడం అభినందనీయమన్నారు. మనదేశంలో మతోన్మాద బిజెపి ప్రభుత్వం మతఘర్షణలో రెచ్చగొడుతూ రాజకీయంగా లబ్ధి పొందుతున్నదని, దీనికి తోడు రాష్ట్రంలోని అధికార పార్టీ కూడా ప్రజలపై భారాల మీద భారాల మోపుతూ ఇబ్బందులు గురిచేస్తుందన్నారు. కారల్ మార్క్స్ రచించిన కమ్యూనిస్టుప్రణాళిక వందల సంవత్సరాలు దాటుతున్నా రోజురోజుకీ ఆయన రచించిన పుస్తకానికి ఆదరణ పెరుగుతూ ఉందంటే ఆయన చెప్పిన విషయాలన్నీ ఆచరణలో నిజమైనవని, కమ్యూనిస్టు ప్రణాళికలో చెప్పిన విధంగా దోపిడీ పెరిగిపోవడంతో ఆర్థిక తారతమ్యాలు భారీస్థాయిలో ఉన్నాయన్నారు. ఆదర్శవంతమైన చేగువేరా లాంటి గొప్ప పోరాట యోధులను ఇలాంటి సందర్భంగా తలచుకోవాలని అన్నారు. రెడ్ బుక్ డే కార్యక్రమాన్ని విస్తతంగా కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి సిపిఎం జిల్లా నాయకులు సురేంద్రన్ అధ్యక్షత వహించగా నాయకులు పి. చైతన్య, రాజశేఖర్, ప్రసాద్, జోసెఫ్ పాల్గొన్నారు.

ముస్లింల ఆర్థికాభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక

ఇస్లామిక్ బ్యాంకులు ఏర్పాటు చేస్తాం
బీడీ కార్మికులను ఆదుకుంటాం
'యువగళం'లో నారా లోకేష్ హామీ

మైనార్టీలతో మాట్లాడుతున్న నారా లోకేష్

ప్రజాశక్తి -శ్రీకాళహస్తి: టీడీపీ అధికారంలోకి వస్తే ముస్లింల ఆర్థికాభివద్ధికి ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేస్తామని ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హామీ ఇచ్చారు. 'యువగళం' పాదయాత్రలో భాగంగా 23వ రోజైన మంగళవారం ఉదయం శ్రీకాళహస్తి పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీ వద్ద ముస్లింలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లింల సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ముస్లిం నేతలు, మహిళలు అడిగిన ప్రశ్నలకు సావధానంగా సమాధానం ఇచ్చారు. అనంతరం నారా లోకేష్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే ముస్లిం మైనారిటీల సంక్షేమం కోసం ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తామన్నారు. ముస్లింలను ఆర్థికంగా అభివద్ధి చేయడానికి ఇస్లామిక్ బ్యాంకులు ఏర్పాటు చేస్తామన్నారు. శ్రీకాళహస్తిలో బీడీ కార్మికులు పడుతున్న సమస్యలను తాను స్వయంగా తెలుసుకున్నాననీ, వారిని ఆర్థికంగా ఆదుకోవడానికి, సంక్షేమ పథకాలు అందజేయడానికి తాము కట్టుబడి ఉంటామన్నారు. బీడీ కార్మికుల సంక్షేమానికి పెద్దపీట వేస్తామన్నారు. బీడీ కార్మికులకు పింఛన్లు అందించడానికి ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తున్నామన్నారు. దుల్హన్ పథకం తిరిగి ప్రారంభిస్తామన్నారు. రంజాన్ తోఫాతో పాటు టీడీపీ ప్రభుత్వ హయాంలో చంద్రబాబు నాయుడు అమలు చేసిన 15 పథకాలను ముస్లింలకు అందించేలా చర్యలు తీసుకుంటామని నారా లోకేష్ హామీ ఇచ్చారు. తిరుపతి పార్లమెంటు పరిధిలో ముస్లిం పిల్లల కోసం ప్రత్యేకంగా గురుకుల ఉర్దూ పాఠశాలలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. మసీదులు, షాదీఖానాల నిర్మాణం టీడీపీ హయాంలో మాత్రమే జరిగాయన్నారు. ఏపీలో ఉర్దూ యూనివర్శిటీ, ఉర్దూ టీచర్ల నియామకం కోసం ప్రత్యేక డీయస్సీ నిర్వహించిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కిందన్నారు. పార్లమెంటు యూనిట్ గా చేసుకుని ముస్లింల కోసం మహిళా కళాశాల నిర్మిస్తామన్నారు. వైసీపీ పాలనలో ముస్లింలకు తీరని అన్యాయం జరుగుతోందన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే ముస్లిం సంక్షేమానికి కట్టుబడి ఉంటుందన్నారు. ముస్లింలకు చట్ట సభల్లో ప్రత్యేక స్థానం కల్పిస్తున్న ఘనత టీడీపీదే అన్నారు. ఈ సాంప్రదాయం కొనసాగిస్తామన్నారు. అవసరమైతే కేంద్రంతో పోరాటానికి తమ ఎంపీలు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. ఇప్పటికే సీఏ ఏ, ఎన్ ఆర్సీ చట్టాల రద్దు కోసం టీడీపీ పోరాటం చేసిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనారిటీ టీడీపీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు మౌలానా ముస్తాక్ అహ్మద్, రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యనిర్వహ కార్యదర్శి షాకీర్ ఆలీ, తిరుపతి పార్లమెంట్ ముస్లిం మైనారిటీ సెల్ అధ్యక్షులు జలీల్ ఖాన్, పార్లమెంట్ కార్యదర్శి జిలానీ భాషా, శ్రీకాళహస్తి పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి షఫీ, పట్టణ ప్రధాన కార్యదర్శి కరీం, మైనార్టీ సెల్ పార్లమెంట్ కార్యదర్శులు మస్తాన్, ఖలీల్ భాషా, అస్మత్, మాజీ కౌన్సిలర్ బషీర్, పట్టణ టౌన్ బ్యాంకు మాజీ వైస్ చైర్మన్ ఖాదర్ బాషా, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి సి ఎస్ మస్తాన్, చాన్ బాషా, వీఎంసి మస్తాన్, బషీర్, సునీమా, మీర్జా, తదితరులు పాల్గొన్నారు.

వాల్మీకి, బోయల సమస్యలను

ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం..

శ్యాముల్ ఆనంద్ కుమార్

సమావేశంలో మాట్లాడుతున్న ఏకసభ్య కమిషన్ శామ్యూల్ ఆనందకుమార్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: వాల్మీకి, బోయ కమ్యూనిటీ ప్రజలు చెప్పిన సమస్యలను రికార్డ్ చేసుకోవడం జరిగిందని ఏక సభ్యకమిషన్ చైర్మన్ శ్యాముల్ ఆనంద్ కుమార్ పేర్కొన్నారు. బీసీ సంక్షేమ మరియు సాధికారత ఇంచార్జ్ అధికారిని డాక్టర్ రాజ్యలక్ష్మి, జిల్లా గిరిజన సంక్షేమ, సాధికారత అధికారి ఏ.మూర్తిలతో కలిసి మంగళవారం సాయంత్రం స్థానిక జిల్లా కలెక్టరేట్ సమావేశం హాల్‌లో చిత్తూరు జిల్లా ఏకసభ్య కమిషన్, బోయ, వాల్మీకి కమ్యూనిటీని ఎస్టీ జాబితాలో చేర్చుట గురించి అధ్యయనం, సర్వేపై నిర్వహించిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వాల్మీకి, బోయ ప్రజలు చెప్పిన సమస్యలు అన్నిటిని రికార్డ్ చేసి ప్రభుత్వానికి నివేదించడం జరుగుతుందని తెలిపారు. వాల్మీకి, బోయ కమ్యూనిటీని ఎస్టి జాబితాలో చేర్చే అంశాలకు సంబంధించి ఏకసభ్య కమిషన్‌ను ప్రభుత్వ ఏర్పాటు చేసిందని తెలిపారు. ఇప్పటివరకు ఆరు జిల్లాల్లో పర్యటించడం జరిగిందన్నారు. సమావేశంలో జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన వాల్మీకి, బోయ ప్రజలు మాట్లాడుతూ వారి జీవన విధానం, సంస్కృతి, సాంప్రదాయం, కట్టుబాట్లు, ఆచారాలు, వారి వృత్తి, వారి పరిస్థితులు సామాజికంగా, ఆర్థికంగా రాజకీయంగా,ఉద్యోగ పరంగా పడుతున్న ఇబ్బందులు గురించి తెలియజేశారు. తాము ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా చాలా వెనుకబడి ఉన్నామని మమ్మల్ని కూడా ఎస్టీ జాబితాలో చేర్చి ఆర్థిక సమాజాభివద్ధికి తోడ్పడాలని కమిషన్ దష్టికి తీసుకువచ్చారు. తమ బాధలు ఇబ్బందులను చూసి దయవుంచి ప్రభుత్వానికి నివేదిక అందించి ఎస్టీ జాబితాలో చేర్చేడంతో పాటు రిజర్వేషన్లు పెంచే విధంగా న్యాయం చేయాలని కమిషన్ దృష్టికి తీసుకొచ్చారు. కార్యక్రమంలో బిసి సంక్షేమ, గిరిజన సంక్షేమశాఖల అధికారులు, వాల్మీకి,బోయలు పాల్గొన్నారు.

సేవలందించాలి.. పన్నులు వసూలు చేయాలి

నగర కమిషనర్ అరుణ

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: వార్డు సచివాలయాల ద్వారా ప్రభుత్వసేవలను ప్రజలకు పక్కాగా అందించాలని, ఇదే సమయంలో నగరపాలక సంస్థ ఆదాయం పెంచేలా పన్నుల వసూళ్లు చేపట్టాలని నగర కమిషనర్ డాక్టర్ జె.అరుణ వార్డు కార్యదర్శులను ఆదేశించారు. మంగళవారం ఉదయం కమిషనర్ 11వ వార్డును, వార్డు సచివాలయాన్ని సందర్శించారు. స్థానికంగా జరుగుతున్న కార్యక్రమాలపై వార్డు కార్యదర్శులు, వాలంటీర్లతో సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వం సేవలను సిటిజన్ చార్ట్ ప్రకారం పక్కాగా, సకాలంలో అందించాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలకు సంబంధించి లబ్ధిదారుల వివరాలు, నిర్దేశించిన ఇతర సమాచారాన్ని వార్డు సచివాలయంలో ప్రదర్శించాలన్నారు. ఆస్తిపన్ను వసూళ్లపై సమీక్షించారు. ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పన్ను వసూలు లక్ష్యాలను పూర్తిచేయాలని ఆదేశించారు. హౌసింగ్, నీటి సరఫరా, పారిశుద్ధ్య కార్యక్రమాల నిర్వహణపై సమీక్షించారు. సమస్యలపై స్థానిక కార్పొరేటర్ జయలక్ష్మితో చర్చించారు. ఎంహెచ్ఓ డాక్టర్ లోకేష్, శానిటరీ ఇన్స్పెక్టర్ చిన్నయ్య, వార్డు కార్యదర్శులు పాల్గొన్నారు.

పన్నుల వసూళ్లపై సచివాలయ సిబ్బందితో మాట్లాడుతున్న నగర కమిషనర్

అభివృద్ధి పాలనతో ఏపీ ముందంజ

రాష్ట్రానికి రూ.40 వేల కోట్ల పెట్టుబడులు
డిప్యూటీ సీఎం నారాయణ స్వామి

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సంక్షేమం, పెట్టుబడుల అంశాల్లో ముందంజలో ఉందని, సీఎం జగన్ రాష్ట్ర సుస్థిరాభివృద్ధి కోసం అమలు చేస్తున్న నాడు- నేడు పథకం దేశానికే తలమానికమని డిప్యూటీ సీఎం నారాయణస్వామి పేర్కొన్నారు. జీఎస్డీపీ మొదలు పెట్టుబడుల ఆకర్షణ, నైపుణ్య, ఉపాధి శిక్షణ అంశాల్లో ఏపీ ఇతర రాష్ట్రాల కంటే ముందంజలో ఉందన్నారు. అందుకు నిదర్శనమే గత ఆర్థిక సంవత్సరంలో దేశ జీడీపీ నమోదు కంటే రాష్ట్ర జీఎస్డీపీ 11.43శాతంతో అధికంగా ఉందని వివరించారు. జిల్లా కేంద్రంలోని వైఎస్సార్సీపీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో నారాయణస్వామి మాట్లాడారు. రాష్ట్రంలో వైఎస్సార్సీపీ అధికారంలోకి వచ్చాక మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేర్చడమే లక్ష్యంగా సీఎం జగన్ పనిచేస్తున్నారని అన్నారు. వైఎస్సార్సీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి నేటి వరకు రాష్ట్రంలో ఎంతోమందికి ఇళ్లు ఇచ్చామని, అనేక పథకాల ద్వారా ఎంతో మంది పేదవారిని ప్రభుత్వం ఆదుకుందని తెలిపారు. గతంలో చంద్రబాబు హయాంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలను పట్టించుకున్న పాపానపోలేదని.. ఇప్పుడు జగన్ సీఎం అయిన తర్వాత వారికే పెద్దపీట వేస్తున్నారన్నారు. ఇటీవల ప్రకటించిన ఎమ్మెల్సీ జాబితాలోనూ బీసీలకు అధిక ప్రాధాన్యత ఇచ్చినట్లు తెలిపారు. టిడిపి హయాంలో ఎక్కువశాతం కమ్మ కులస్తులకే ప్రాధాన్యం ఇచ్చారన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో విద్యారంగంలో విప్లవం వచ్చిందని.. ప్రతి పేదవిద్యార్థి గొప్ప విద్యను పొందుతున్నారని అన్నారు. నారా లోకేష్ ఒక్కసారి కూడా ఎమ్మెల్యే, ఎంపీగా గెలిచింది లేదని.. వాయిస్ లేని లోకేష్ యువగళం పేరుతో పాదయాత్ర చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. తాము వేసిన రోడ్లపై లోకేష్ పాదయాత్ర చేస్తూ.. శిలాఫలకాల్ని ధ్వంసం చేయడం ఏంటని మంత్రి మండిపడ్డారు. పెత్తందార్లకు, పేదవారికి నడుస్తున్న పోరులో సీఎం జగన్దే విజయమన్నారు. పెట్టుబడుల కేంద్రంగా ఏపి అభివృద్ధి చెందుతోందని ఎంఎల్సి వైసిపి జిల్లా అధ్యక్షులు భరత్ తెలిపారు. సంక్షేమం, అభివద్ధి రెండు కళ్లుగా వైఎస్సార్సీపీ ప్రభుత్వ పాలన సాగుతోందని, పెట్టుబడుల సాధనలో దేశంలోనే ఏపీ అగ్రస్థానంలో నిలవడం సీఎం జగన్ సమర్థతకు నిదర్శనమని వైఎస్సార్ సీపీ చిత్తూరు జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ భరత్ అన్నారు. దేశవ్యాప్తంగా (డిపిఐఐటి) డిపార్ట్మెంట్ ఫర్ ప్రమోషన్ ఆఫ్ ఇండస్ట్రీ నివేదిక ప్రకారం, 2022 జూలై చివరి నాటికి దేశ వ్యాప్తంగా రూ.1,71,285 కోట్ల పెట్టుబడులు రాగా, ఏపీ ఇతర రాష్ట్రాలతో పోటీ పడి రూ.40,361 కోట్ల పారిశ్రామిక పెట్టుబడులను ఆకర్షించి అగ్రస్థానంలో నిలిచిందని ఎమ్మెల్సీ తెలిపారు. రాష్ట్రాభివద్ధి పెట్టుబడులపై ఎల్లో మీడియాతో కలిసి టిడిపి కుట్ర రాజకీయాలు చేస్తుందని తీవ్రవ్యాఖ్యలు చేశారు. గతంలో కమిషన్ల కోసం పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని నాశనం చేసిన చంద్రబాబు కొత్త అబద్దాలతో ఏకంగా తన పార్టీ కార్యకర్తలను, నాయకులను కూడా మోసం చేసేందుకు సిద్ధమయ్యారని ఎమ్మెల్సీ పేర్కొన్నారు. సమావేశంలో పలమనేరు, చిత్తూరు ఎంఎల్ఏలు వెంకట్గౌడ్, ఆరణి శ్రీనివాసులు, నగర మేయర్ అముద, చుడా ఛైర్మెన్ పురుషోత్తంరెడ్డి, చిత్తూరు మామిడి మార్కెట్ కమిటీ అధ్యక్షులు రాహుల్ రాజారెడ్డి, డిప్యూటీమేయర్ చంద్రశేఖర్ నాయకులు పాల్గొన్నారు.

సకాలంలో సమస్యలకు పరిష్కారం

ప్రజాశక్తి-సోమల: మండలంలోని అన్నెమ్మ గారి పల్లె సచివాలయాన్ని ఎంపీడీవో నాగరాజు తనిఖీ చేసి రికార్డులను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. సకాలంలో సిబ్బంది హాజరు వేయాలని ప్రజల నుండి వచ్చే అర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కరించి సేవలను వారికి సకాలంలో అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మసూదా బేగం, లలిత కుమారి, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాల పరిశీలన

ప్రజాశక్తి-పెద్దపంజాణి: ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాలను వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ అన్నపూర్ణాదేవి తనిఖీ చేశారు. మంగళవారం ఆమె స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాటు చేసిన రెండు పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాలలో మౌలిక సదుపాయాలు ఉన్నాయా లేదా అని ఆరా తీశారు. పెద్దపంజాణి మండలంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు ఇప్పటివరకు మొత్తం 22 మంది ఓటు హక్కుకు నమోదు చేసుకున్నారని అలాగే పట్టభద్రుల విభాగానికి సంబంధించి 820 మంది ఓటు హక్కుకు నమోదైనట్లు తెలిపారు. గ్రామ రెవెన్యూ అధికారి సుబ్రమణ్యం, పంచాయతీ కార్యదర్శి సుబ్రమణ్యం, మహిళా పోలీస్ అరీఫా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

లేగ దూడలకు వైద్యం

ప్రజాశక్తి-వెదురుకుప్పం: మండలంలోని మాంబేడు గ్రామంలో పాడి రైతుల లేగ దూడలకు నట్టల నివారణ మందును త్రాగించారు. మంగళవారం జడ్పిటిసి సభ్యులు సుకుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. మాజీ జడ్పిటిసి సభ్యులు గోవర్ధన్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామంలో సుమారు 362 లేగ దూడలకు ఈ నట్టల నివారణ మందును త్రాగించారు. ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. లేగ దూడలే రేపటి భవిష్యత్తు ఆవులు. రైతులు వాటిని జాగ్రత్తగా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క రైతు కుటుంబానికి ఉందని అన్నారు. పశువైద్య సిబ్బంది ఇంటింటికీ తిరిగి ఈ మందును లేగ దూడలకు త్రాగించడం అభినందనీయమని, వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బాలకష్ణారెడ్డి, వైసిపి నాయకులు వెంకటాచలం, స్థానిక పశువైద్యాధికారి విజయలక్ష్మి, సహాయకులు వెంకటముని, రైతులు పాల్గొన్నారు.

పాఠశాలల తనిఖీ

ప్రజాశక్తి-సోమల: మండలంలోని నంజంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కుసుమాంబ మంగళవారం సిఆర్సి పరిధిలోని పాఠశాలలను తనిఖీ చేసి ఉపాధ్యాయులకు, విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఆవులపల్లి, పత్ర పల్లి, కొత్తూరు గ్రామాలలోని ప్రాథమిక పాఠశాలలను తనిఖీ చేసి విద్యార్థుల చదువులోని సామర్థ్యాన్ని పరిశీలించారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం రుచికరంగా అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

కాలభైరవ స్వామి బ్రహ్మోత్సవాలు

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: మండల కేంద్రంలోని దేవదొడ్డి తీర్థం మార్గమధ్యలోని కాలభైరవేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఆర్ రాజారెడ్డి కోటరేపల్లి వంశపారం ధర్మకర్త అధ్యక్షతన స్వామి వారి కార్యక్రమాలు వైభవంగా కొనసాగాయి. స్వామివారికి అభిషేకాలు, పుష్ప పల్లకి సేవలు కనువిందు చేసేలా నిర్వహిం చారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. అలాగే రాజారెడ్డి మాట్లాడుతూ 22వ తేదీ బుధవారం రాత్రి స్వామివారి ఉత్సవ ఊరేగింపు కోటిరేపల్లి యూత్ మరియు గ్రామస్తులచే అతి వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి భక్తులు హాజరై స్వామి కపకు పాత్రులు కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మండల సచివాలయ కన్వీనర్ కార్తికేయన్, మాజీ ఎంపిటీసీ అమరావతి స్వామిని దర్శించుకు న్నారు. పుట్టమ్మ శ్రీనివాసులు, బి విజయ్ కుమార్, బాలాజీ, బీసీ సెల్ అధ్యక్షులు కేశవులు, స్థానిక సర్పంచ్ జ్యోతి శ్రీనివాస్ మరియు తీర్థం కోట్రపల్లి కైగల్, ఎం కొత్తూరు, గడ్డూరు గ్రామస్తులు పాల్గొన్నారు.

మార్కెట్ యార్డు ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి-పలమనేరు: వ్యవసాయ మార్కెట్ కమిటీ, పలమనేరు మార్కెట్ యార్డును రాష్ట్ర మార్కెటింగ్ శాఖ కమిషనర్ రాహుల్ పాండే మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలమనేరు మార్కెట్ యార్డులో జరుగుతున్న పలు అభివృద్ధి పనుల గురించి సమీక్షించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్జెడి ఎం సి రామాంజనేయులు, ఆర్డిడి ఎం.జి.లావణ్య, ఎడియం పరమేశ్వరన్, ఈ ఈ వెంకటేశ్వరరావు, డిఈఈ హరినారాయణరెడ్డి, పలమనేరు మార్కెట్ కమిటీ ఛైర్మన్ హేమంత్ కుమార్ రెడ్డి, ఉపాధ్యక్షులు పుష్పలత ఆంజనేయులు, సభ్యులు సుబ్రమణ్యం, పలమనేరు మార్కెట్ యార్డు కార్యదర్శి వి.సంజీవ కుమార్, యార్డు ఇన్ఛార్జి జ్ఞానాంబ, సిబ్బంది పాల్గొన్నారు.

సచివాలయాల తనిఖీ

ప్రజాశక్తి-శాంతిపురం: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధి కారి డాక్టర్ వంశీ తన పరిధిలోని 121 పెద్దూరు మరియు ఆనికెర పంచాయతీలోని సచివాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. సచివాలయ తనిఖీలో భాగంగా ఏఎన్ఎంలతో మాట్లాడుతూ వారు ప్రజలకు అందిస్తున్న సేవల గురించి ఆరా తీశారు. తదనంతరం రికార్డులను పరిశీలించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆరోగ్యపరంగా వారి సమస్యలకు తగు సలహాలు, సూచనలు చేయాలని ఏఎన్ఎంలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా మెడికల్ ఆఫీసర్ మరియు ఎంఎల్హెచ్ఒలు పాల్గొన్నారు.

మాతృభాషను తెలుగును కాపాడుకుందాం..!

ప్రజాశక్తి-కార్వేటినగరం: అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని ఆర్వేఎస్సార్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం వైవీ వసుమతీదేవీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ అన్ని భాషలకన్నా తెలుగు భాష భారతదేశంలో ఎంతో గొప్పదని అభివర్ణించారు. అనంతరం తెలుగు ఉపాధ్యాయులు మాధవరెడ్డి, జనార్ధన్లు మాట్లాడుతూ మాతభాష గొప్పతనాన్ని, మాతభాషను చదవడం వల్ల కలిగే లాభాలను విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించారు.

సోమల: అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని సదుం జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. సరస్వతీ దేవి చిత్రపటానికి పూజలు నిర్వహించారు. ప్రిన్సిపల్ శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

వెదురుకుప్పం: వెదురుకుప్పం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ మాతభాషా దినోత్సవం ప్రధానోపాధ్యాయులు పి వెంకట రమణారెడ్డి అధ్యక్షతన మంగళవారం ఘనంగా నిర్వహించారు. మాతృభాష అభ్యసిస్తేనే మిగిలిన భాషలు నేర్చుకోవడానికి సులభంగా ఉంటుందని దొడ్డా ఉమామహేశ్వరరావు తెలిపారు. ప్రాథమిక స్థాయిలో మాత భాషలో బోధన సత్ఫలితాలు ఇస్తాయని అనేక కమిటీలు తెలిపాయని డాక్టర్ బండి ప్రభాకర్ రెడ్డి తెలిపారు. పుత్తూరు మురళి రెడ్డి, విజయలక్ష్మి, మస్తాన్, వేణు, గోపాల్, మునిరత్నం, శంకర్, కమల నాభన్, జ్యోత్స్న, భద్రావతి, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

నగరి: నేడు అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు శాఖ ఆధ్వర్యంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం సమావేశంలో ప్రిన్సిపల్ డా.ఆర్.వేణుగోపాల్ మాట్లాడుతూ అవసరానికి, ఉద్యోగ ఉపాధి అవకాశాలకు ఆంగ్లం, ఆంగ్లంతో పాటు మరిన్ని భాషలు నేర్చుకోవాలి. వైస్ ప్రిన్సిపల్ బి.సుబ్రమణ్యం మాట్లాడుతూ శ్రీకష్ణదేవరాయులు దేశభాషలందు తెలుగు లెస్స అని కొనియాడారని అన్నారు. డా.యం.ధర్మారావు, డా.యం.అరుణకుమారి, అకడమిక్ కో-ఆర్డినేటర్ డా.యం.భాస్కర రాజు, ఐక్యూఏసీ కో-ఆర్డినేటర్ ఇ.మురళీ మోహన్ రెడ్డి, ఇ.ఎన్.జ్యోతి, పొన్నాంబలం, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

పలమనేరు: మాతృభాషతో మనోవికాసం కలుగుతుందని తెలుగు సాహిత్య సాంస్కతిక సమితి అధ్యక్షులు పి.తులసి నాదం నాయుడు తెలిపారు. మంగళవారం తెలుగు సాహిత్య సాంస్కతిక సమితి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతభాషా దినోత్సవ వేడుకలు కళా మందిరంలో జరిగాయి. ప్రముఖ రచయిత జొన్నవిత్తుల శ్రీరామ చంద్రమూర్తి మాట్లాడుతూ... తెలుగు భాష నశిస్తే తెలుగు జాతి నశిస్తుందన్నారు.

ఇద్దరు పిల్లలకు ఓ ఉపాధ్యాయుడు

ప్రజాశక్తి-వెదురుకుప్పం: ప్రభుత్వం ఉపాధ్యాయులకు నెలకు జీతాలు వేళల్లో ప్రభుత్వ ఖజాన నుంచి చెల్లిస్తూ ఉంది. నాడు-నేడులో ప్రభుత్వ విద్యాలయాలను, రూపురేఖలను మార్చేస్తూ విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తూ ఉంది. అయితే దీన్ని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పట్టించుకోకుండా, ప్రభుత్వ బడులకు పంపకుండా ప్రైవేటు విద్యాసంస్థలను ఆశ్రయిస్తున్నారని, ఎందుకిలా జరుగుతుందని స్వయంగా ఎంపీడీవో సుధాకర్ రావు మంగళవారం ప్రజాశక్తితో తన ఆవేదనను వ్యక్తం చేశారు. చిత్తూరు జిల్లా గంగాధర నెల్లూరు నియోజకవర్గ పరిధిలో, కొమరగుంట పంచాయతీ సద్దికూళ్లపల్లిలోని ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు. కానీ అక్కడ ఒక ఉపాధ్యాయుడు ఇద్దరు పిల్లలు ఉన్నారు. దీంతో ఆయన అవాక్కయ్యారు. అనంతరం ఆయన ప్రజాశక్తితో చెప్పిన మాటలు ఇలా... ప్రస్తుతం ప్రభుత్వం నాడు-నేడు పనులతో లక్షలు ఖర్చు చేసి ప్రభుత్వ బడుల రూపకల్పనని మార్చేస్తుంది. విద్యార్థులకు మెరుగైన విద్యను అందిస్తూ ఉంది. క్వాలిఫైడ్ టీచర్లను నియమించి, వారికి విద్యాబోధనలను నేర్పిస్తుంది. ఇంటి భోజనం కన్నా రుచికరమైన భోజనం పాఠశాలల్లో అందిస్తున్నారు. గతం కన్నా ఇప్పుడున్న మెనూ పూర్తిగా మార్చబడింది. ప్రభుత్వ బడుల్లో పిల్లలను చేర్చకుండా ఎందుకిలా ప్రైవేటు స్కూళ్లలో పిల్లలను చేర్పిస్తున్నారో తెలియడం లేదన్నారు. ఒకసారి గ్రామస్తులు ఆలోచించాలని ఆయన ఆవేదనను ప్రజాశక్తితో పంచుకున్నారు. పాఠశాలలో ఏవైనా సమస్యలు ఉంటే తమ దష్టికి తీసుకురావాలని కోరారు.

ఉపాధ్యాయుడు సమయానికి రాకనే...: ప్రభుత్వ బడుల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు కొందరు సమయానికి రాక సొంత పనులు చూసుకుంటూ ప్రభుత్వ బడులను నిర్లక్ష్యం చేస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. పిల్లలకు సరిగా పాఠాలు చెప్పకనే వారి భవిష్యత్తు చెడిపోతుందనే ఉద్దేశంతోనే కొంతమంది తల్లిదండ్రులు ప్రైవేటు పాఠశాలలో చేర్పిస్తున్నారు. విధిలేని పరిస్థితుల్లో కొంతమంది ప్రభుత్వ పాఠశాలలో చేర్పిస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. ప్రభుత్వం స్పందించి తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

'సఖీగీత' కావ్యాత్మక అంశాలపై ఉపన్యాసం



ప్రజాశక్తి-గుడిపల్లి: ద్రావిడ విశ్వవిద్యాలయం కన్నడ శాఖాధ్యక్షులు ఆచార్య కె.శారద అధ్యక్షతన జ్ఞానపీఠ పురస్కార గ్రహీత ద రా బెంద్రే రచించిన "సఖీగీత" కావ్యాత్మక అంశాలపై ప్రత్యేక ఉపన్యాస కార్యమ్రాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వర్సిటీ ఉపాధ్యక్షులు ఆచార్య తుమ్మల రామకష్ణ, రెక్టార్ ఆచార్య టి.అనురాధ, రిజిస్ట్రార్ డా.ఎ.కె.వేణుగోపాల్ రెడ్డిలు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక వక్తగా మైసూరు కర్ణాటక స్టేట్ ఓపెన్ యూనివర్సిటీ అసోసియేట్ ప్రొఫెసర్ డా.పి.మణి విచ్చేశారు. ఈ సందర్భంగా డా.పి.మణి మాట్లాడుతూ... జ్ఞానపీఠ ప్రశస్తి పొందిన దరా బెంద్రే కావ్యాలలోని విశేషమైన అంశాలను గురించి వివరించారు. భార్యాభర్తల ప్రేమ, బంధుత్వంపై సూక్ష్మంగా అతి సరళమైన భాషలో వివరించిన కవిగా ఆయన పేరొందారన్నారు. ప్రాంతీయమైన, సరళమైన పదాలను వాడుతూ చాలా గొప్ప కవిత్వాన్ని ఎలా రచించాలో ఆయన కవిత్వాల నుండి నేర్చుకోవచ్చని తెలిపారు. ఆచార్య కె.శారద మాట్లాడుతూ... బెంద్రే ఎంతో ప్రాముఖ్యత కలిగిన కవి, గురువని అన్నారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథిగా స్కూల్ డీన్ ఆచార్య బి.ఎస్.శివకుమార్ పాల్గొనగా, డా.దుర్గాప్రవీణ్ కార్యక్రమ స్వాగతం పలికారు. అదేవిధంగా డా.జయలలిత బెంద్రే కవితల్ని పాడి వినిపించారు. పరిశోధక విద్యార్థి వ్యాస కార్యక్రమంలో ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డా.మల్లేశప్ప, డా.జి.శైలమ్మ, బోధన, బోధనేతర సిబ్బంది, పరిశోధక విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

వైసీపీకి ఓటమి భయం

ప్రజాశక్తి-రామకుప్పం: రాష్ట్రంలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో వైసిపికి ఓటమి భయం పట్టుకుందని, అందువల్లనే ఆ పార్టీ అరాచకాలు పరాకాష్టకు చేరుకున్నాయని రామకుప్పం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఆనంద రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాజపేట నరసింహులు, మాజీ మండల అధ్యక్షుడు ఆంజనేయ రెడ్డి, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు మునుస్వామిలు పేర్కొన్నారు. మంగళవారం మండల పార్టీ కార్యాలయంలో క్లస్టర్, యూనిట్ ఇన్ఛార్జీలు, పంచాయతీ అధ్యక్షులు మరియు ముఖ్య నేతలతో పార్టీ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ త్వరలో జరగనున్న శాసనమండలి పట్టభద్ర ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తరపున పోటీ చేయనున్న కంచర్ల శ్రీకాంత్ను అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు ప్రతి ఒక్కరూ కషి చేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా సోమవారం గన్నవరంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంపై వైసీపీ వర్గాలు చేసిన దాడిని తీవ్రంగా ఖండించారు. అధికారం ఉందని వైసీపీ ఎన్ని తప్పుడు కేసులు పెట్టినా తెలుగుదేశం పార్టీ వర్గాలు భయపడే ప్రసక్తి లేదన్నారు. క్రమ శిక్షణకు మారుపేరైన కార్యకర్తలు రెట్టింపు ఉత్సాహంతో పార్టీ విజయం కోసం పనిచేయాలన్నారు. రాష్ట్ర ప్రయోజనాలను ఆకాంక్షించి యువనేత లోకేష్ బాబు నిర్వహిస్తున్న యువగళం కార్యక్రమం, పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు నిర్వహిస్తున్న ఇదేమి కర్మ రాష్ట్రానికి కార్యక్రమాలు విజయవంతం అవ్వడం చూసి వైసీపీ నేతల్లో వణుకు మొదలైందన్నారు. వైసీపీ పాలనలో ప్రజలు విసిగిపోయారని ఎన్నికలు ఎప్పుడు వచ్చినా చంద్రబాబు నాయుడుకు పట్టం కట్టడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు శ్రీనివాసుల రెడ్డి, చలపతి, చిన్న కష్ణ, రామమూర్తి, గంట్లప్ప గౌడు, కామరాజ్ నాయక్, రఫీ, విజయ్ కుమార్ రెడ్డి, జయశంకర్, గజేంద్ర, తెలుగు యువత అధ్యక్ష, కార్యదర్శులు విశ్వనాథ్ , వెంకటాచలం, శంకర్ చలం, పత్రా సత్తి, వెంకటరమణ, మంజునాథ్, పద్మనాభ రెడ్డి, శ్రీనాథ్ రెడ్డి, భాస్కర్, జ్ఞాన శేఖర్ రెడ్డి, సుబ్రి, లోకేష్, రఘు, మురళి, చంద్రశేఖర్, సతీష్, కుమార్, వేలు, బాలు, మంజునాథరెడ్డి, ఆదిల్ భాష తదితరులు పాల్గొన్నారు.

శివపార్వతుల కల్యాణోత్సవం

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: మండలంలోని మొగిలి గ్రామంలో స్వయంభుగా వెలిసిన శ్రీ కామాక్షి సమేత మొగిలీశ్వర స్వామి ఆలయంలో మంగళవారం సాయంత్రం శివపార్వతుల కళ్యాణోత్సవ కార్యక్రమం వైభవంగా జరిగింది. ఉభయదారులుగా పాలేరు గ్రామానికి చెందిన న్యాయవాది లోకనాథం రెడ్డి కుటుంబ సభ్యులు వ్యవహరించారు. సాంప్రదాయ ప్రకారం శివపార్వతుల కళ్యాణోత్సవం జరిగింది. ఈ సందర్భంగా అర్చకులు రెడ్డప్ప గురుకుల మాట్లాడుతూ శివపార్వతుల కళ్యాణోత్సవం తిలకించిన భక్తులకు సమస్యలు ఏమైనా ఉంటే పరిష్కారం అవుతున్నాయని అందుకే మొగిలి పరిసర ప్రాంతాల్లోని శివ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వంశపార ధర్మకర్త విజయ్ కుమార్, ఆలయ కార్యనిర్వహణాధికారి మునిరాజులు, ఆలయ అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

నేడు కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: మండలంలోని మాజీ ఎంపీ చెంగల్రాయ్ నాయుడు విగ్రహ సమీపంలో కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే వెంకటేశ్వర చౌదరి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుపతి అరవింద్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరం నిర్వహిస్తారన్నారు. కంటి సమస్యలు ఉన్నవారు పరీక్షించుకోవచ్చన్నారు. తిరుపతిలోని అరవింద్ హాస్పిటల్కు తీసుకెళ్లి అవసరమైనవారికి ఉచితంగా ఆపరేషను చేయనున్నట్టు ఆయన తెలిపారు. సమస్యలున్నవారు వైద్యశిబిరానికి హాజరై పరీక్షలు చేయించుకోవాలన్నారు.

ఎమ్మెల్సీ అభ్యర్థి ఎంపికపై హర్షం

ప్రజాశక్తి-గంగాధర నెల్లూరు: తిరుపతి రష్ ఆసుపత్రి యజమాని సిపాయి సుబ్రమణ్యంను ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎంపిక చేయడంపై మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు ఏకాంబరం హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ బీసీ కులాల తరపున వన్నెకుల క్షత్రియ కులానికి చెందిన ఎమ్మెల్సీ అభ్యర్థిగా వైసీపీ తరపున సీఎం జగన్మోహన్ రెడ్డి ఎంపిక చేయడం చాలా ఆనందదాయకం అన్నారు. ఈసమావేశంలో మండల వైస్ ఎంపీపీ హరిబాబు, ఎంపీటీసీ రామచంద్రారెడ్డి, వైసీపీ నేతలు గోవిందరెడ్డి, వెంకటేష్ రెడ్డి పాల్గొన్నారు.

నాలుగు చెరువులకు వేలం

ప్రజాశక్తి-సోమల: మండలంలోని 81 చిన్న ఉప్పరపల్లి పంచాయతీ, పొదలకుంటపల్లి పంచాయతీ పరిధిలోని నాలుగు చేపల చెరువుల నిర్వహణకు ఈనెల 23వ తేదీ వేలం నిర్వహిస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి జయశంకర్ తెలిపారు. 81 చిన్న ఉప్పరపల్లి పంచాయతీలోని సిద్ధయ్య చెరువు, ఎంకి చెరువులకు, పొదలకుంటపల్లి పంచాయతీలో దళవాయి చెరువు, సర్పయికుంటలకు గురువారం పంచాయతీ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు పంచాయతీరాజ్ నియమ నిబంధనలకు లోబడి వేలం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆసక్తి కలవారు పంచాయతీ సూచించిన డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనవచ్చని పంచాయతీ కార్యదర్శి తెలిపారు.

రాష్ట్రంలో రాక్షస పాలన

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా విఫలమై భయానక వాతావరణం నెలకొందని, ప్రజలు స్వేచ్ఛగా రోడ్లపై తిరిగే పరిస్థితి లేదని టిడిపి నాయకులు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మండల నాయకులు దొరబాబు మాట్లాడారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు విఫలమైనప్పుడు, రాష్ట్ర ప్రభుత్వం రాజ్యాంగంకు అనుగుణంగా పనిచేయలేకపోయినప్పుడు ఆర్టికల్ 356 ప్రకారం రాష్ట్రపతి పాలన విధించవచ్చు అన్నారు. రాష్ట్ర డిజిపిగా కసిరెడ్డి రాజేంద్రనాథ్ రెడ్డి బాధ్యతలు స్వీకరించిన తర్వాత తెలుగుదేశం పార్టీ కార్యాలయాల పైన వరుసదాడులు, జరుగుతున్నాయని మాచర్లలో టిడిపి కార్యాలయం దగ్ధం, ఆస్తుల ధ్వంసం, వాహనాలు దగ్ధమైందని, ఈఘటన మరువక ముందే గన్నవరంలో టిడిపి కార్యాలయం, వాహనాలు దగ్ధం పలువురు టిడిపి కార్యకర్తలపై దాడులు, తెలుగుదేశం పార్టీ జాతీయ అధికార ప్రతినిధి పట్టాభిని పోలీసులు కిడ్నాప్ చేసి ఇప్పటివరకు అతని ఆచూకీ తెలపకపోవడం వంటి సంఘటనలతో రాష్ట్రంలో రాక్షసపాలన కనిపిస్తోందని అన్నారు. టిడిపి రాష్ట్ర అధికారప్రతినిధి డాక్టర్ సప్తగిరి ప్రసాద్, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, జిల్లా కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, పూతలపట్టు నియోజకవర్గం బిసిసెల్ అధ్యక్షులు ధరణి ప్రకాష్, టిఎన్ఎస్ఎఫ్ చిత్తూరు నియోజకవర్గ అధ్యక్షుడు ప్రభుతేజ పాల్గొన్నారు.

గంజాయి స్వాధీనం.. ముగ్గురి అరెస్టు

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: గంజాయి అక్రమ రవాణా గురించి సమాచారం రావడంతో బంగారుపాళ్యం ఇన్స్పెక్టర్ నరసింహా రెడ్డి, ఎస్సై పి.మల్లికార్జున రెడ్డి, సిబ్బంది మరియు బంగారుపాళ్యం తహశీల్దారు బెన్నురాజు, చిత్తూరు - పలమనేరు ఎన్హెచ్-69 రోడ్డు మహాసముద్రం గ్రామ సమీపాన గల టోల్గేట్ వద్ద తహసీల్దారు వారితో వాహనాలు తనిఖీ చేస్తుండగా చిత్తూరు నుండి ఒక హోండా సిటీ కారు గంజాయి అక్రమ రవాణా చేస్తుండగా స్వాధీనం చేసుకొని పరిశీలించగా 96 కేజీల గంజాయి ఉన్నట్లు గుర్తించారు. ముద్దాయిలు అబ్దుల్ జలీల్ (35), నూర్ మహమ్మద్, మురళీధరన్ (37) అభిలాష్ (33) లను అదుపులోకి తీసుకుని విచారించగా హోసూరు సంబు అను వ్యక్తి కోయంబత్తూరు రమేష్ లతో కలిసి వైజాగ్ సమీపంలోని నర్సిపట్టణం వద్ద 96 కేజీల గంజాయిని అక్కడ వ్యక్తుల వద్ద కొని కారులో బెంగుళూరుకు తరలిస్తున్నట్లు తెలిపారు. గంజాయి విలువ సుమారు రూ.10 లక్షలు, కారు విలువ రూ.5 లక్షలు ఉంటుందని తెలిపారు.

అనుమానాస్పద స్థితిలో యువకుడి మృతి

ప్రజాశక్తి-గుడిపల్లి: మండలంలోని దాసమానుపల్లి గ్రామ సమీపంలోని నీటి కుంటలో మంగళవారం యువకుడు అనుమానాస్పద స్థితిలో మతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. మతుడు దాసమానపల్లి గ్రామానికి చెందిన మురుగేష్గా గ్రామస్తులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. రెండు అడుగుల లోతులో ఉన్న కుంటలో వ్యక్తి మతి చెందడంపై కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. సంఘటనా స్థలానికి చేరుకున్న గుడిపల్లి మండల పోలీసులు విచారణ చేపట్టి పూర్తి సమాచారం వెల్లడిస్తామని తెలిపారు.

గృహప్రవేశాలకు సిద్ధం చేయండి

ప్రజాశక్తి-కార్వేటినగరం: ప్రభుత్వం పేదలకు ప్రతిష్టాత్మకంగా అందించిన పక్కాగహాలను ఉగాదికి సామూహిక గహ ప్రవేశాలకు సిద్ధం చేయాలని ఎంపీపీ లతబాలాజీ అన్నారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సంక్షేమ విద్యా సహాయకులు, ఇంజినీర్ అసిస్టెంట్లతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఉగాదికి లబ్దిదారులు పక్కాగహాల నిర్మాణాన్ని పూర్తి చేసుకుని ప్రభుత్వం నిర్వహించే సామూహిక గహప్రవేశాలకు సిద్ధంగా ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఆర్థికంగా వెనుకబడి ఇళ్ల నిర్మాణాలను చేపట్టలేని వారికి ప్రభుత్వం అందించే రుణ సౌకర్యాలను వివరించి రుణాలు పొంది ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేసుకునేలా లబ్దిదారులకు అవగాన కల్పించాలన్నారు. అలాగే సచివాలయ, ఆర్బీకే, వెల్నెస్ సెంటర్లు వివిధ దశలో ఉన్న వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే మండల అభివద్ధికి అందరూ సహకారం అందించాలన్నారు. జిల్లాలో మండలాన్ని మొదటి స్థానంలో నిలపాలని, మెరుగైన ఫలితాలు తీసుకురావాల్సిందిగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పార్టీ కన్వీనర్ ధనంజయ వర్మ, ఎంపీడీవో మోహన్ మురళి, ఈవోపీఆర్డీ లక్ష్మీపతి, మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కవలల దినోత్సవం

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: స్థానిక గంగనపల్లి క్యాంఫర్డ్ పాఠశాలలో కవలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రతిఏటా ఫిబ్రవరి 21న ఈ వేడుకలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని పాఠశాల అధినేత సిఆర్ మహేష్ తెలిపారు. మంగళవారం ఏర్పాటు చేసిన కవలల దినోత్సవంలో ఆయన మాట్లాడుతూ ఏకరూప కవలల్ని చూసినపుడు సంభ్రమాశ్చర్యాలకు గురవుతూ ఉంటారని అటువంటిది, 23జతల కవలలల్ని ఒకేసారి చూడడం ఎంతో ప్రత్యేకమని అన్నారు. ఇటువంటి కార్యక్రమం నేడు తమ పాఠశాలలో జరగడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ దీక్ష, ప్రధానోపాధ్యాయులు, లీడ్ ఇన్ఛార్జులు, కోఆర్డినేటర్లు, పాల్గొన్నారు.

పిల్లలకు పౌష్టికాహారం అందించాలి

ప్రజాశక్తి-పెద్దపంజాణి: అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలకు పౌష్టికాహారం సక్రమంగా అందించాలని తద్వారా పిల్లల్లో వ్యాధినిరోధక శక్తి పెరుగుతుందని ఎంపీడీవో శ్రీనివాస విశ్వనాథ్ అన్నారు. మంగళవారం ఆయన మండలంలోని కొళత్తూరు గ్రామ సచివాలయం పరిధిలోని అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వేయింగ్ మిషన్పై పిల్లల బరువును పరిశీలించడంతోపాటు, ప్రభుత్వం సరఫరా చేస్తున్న పౌష్టికాహారం సక్రమంగా అందుతుందా లేదా అని ఆరా తీశారు. కొంత మంది పిల్లలు మాత్రమే హాజరు కావడంపై అంగన్వాడీ కార్యకర్త ఉమాదేవిని అడిగారు. 9 మంది బాలింతలు, నలుగురు గర్భిణీ స్త్రీలు ఈ కేంద్రంలో నమోదైనట్లు గుర్తించి వారందరికి ప్రభుత్వ పౌష్టికాహారం అందుతుందని తెలపడంతో రికార్డులను పరిశీలించి సంతప్తి వ్యక్తం చేశారు. అనంతరం సచివాలయం తనిఖీ చేసి పంచాయతీ పరిధిలో ఎన్నికల నియమావళిపై ఆరా తీసి సచివాలయ సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రవికుమార్, పంచాయతీ కార్యదర్శి వరలక్ష్మి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.